RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం , సెప్టెంబర్ 11, 2026

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు, సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ వైద్య విధానానికి పూర్వ వైభవం తీసుకురావాలి

**- శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామీజీ**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
భారతీయ వైద్య విధానానికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత ఆయుర్వేద, సంప్రదాయ వైద్యులపై ఉందని శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామీజీ అన్నారు. భద్రాచలంలో నిర్వహించిన వైద్య సంఘం మహాసభల ముగింపు కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.
అందరికీ ఆయుర్వేద వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రతి వ్యాధికి సమర్థవంతమైన ఔషధం అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను, నిర్వాహకులను అభినందించి సన్మానించారు. మహాసభల్లో 500 రకాల ఔషధ మొక్కలను ప్రదర్శించి ఉచితంగా పంపిణీ చేసిన మొక్కల వెంకటయ్యను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మల్లిశాల స్వామీజీ, కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర రాజు, సజ్జన రమేష్, దొంతు యాత్రి మహారుషి, బండి వెంకటేశ్వర్లు, జి. సుగుణారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ : కోనేరు చిన్ని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక జనసేన సంఘం ప్రధాన కార్యదర్శి ఇందూరి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దొరల పెత్తనం, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు కార్యక్రమంలో ఇందూరి మురళి, వెంకట్ నర్సు, భిక్షం, భద్రయ్య, సత్యనారాయణ, నరేందర్, రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
తెలంగాణ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. గురువారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రజక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. అన్యాయం, అణచివేతపై ప్రశ్నించే ధైర్యాన్ని ఆమె పోరాట స్ఫూర్తి నుంచి పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శినికి కాళోజి నంది అవార్డు

- కొత్తగూడెం అడ్వకేట్‌కు దక్కిన అరుదైన ఘనత
- హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా పురస్కారం

**- జిల్లా కోర్టు పరిధిలో 'బెస్ట్ జూనియర్ అడ్వకేట్'**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాద రంగానికి మరో విశిష్ట గౌరవం దక్కింది. జిల్లా కోర్టు పరిధిలో ప్రతిభ కనబరిచిన కొత్తగూడెం పట్టణం, ప్యూన్ బస్తీకి చెందిన అడ్వకేట్ ఇందిరా ప్రియదర్శిని "బెస్ట్ జూనియర్ అడ్వకేట్"గా ఎంపికయ్యారు. దీనితో పాటు కాళోజి జయంతి సందర్భంగా ప్రదా నం చేసే ప్రతిష్టాత్మక "కాళోజి నంది అవార్డు"ను సైతం ఆమె దక్కించుకున్నారు. వరంగల్‌లోని కాళోజి ఆడిటోరియంలో బుధవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక సభలో హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. న్యాయవృత్తిలో ఆమె చూపుతున్న నిబద్ధత, అంకితభావానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం పట్ల జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పలువురు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పోడు భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం





**ఖమ్మం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
గిరిజన రైతుల పోడు భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. గురువారం రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాలయంలో పోడు భూముల సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక గిరిజన దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. రైతులు పోడు పట్టాలు, విద్యుత్ కనెక్షన్లు, బోర్‌వెల్స్‌కు అనుమతులు, రైతు భరోసా రుణాల కోసం దరఖాస్తులు సమర్పించారు. బోర్‌వెల్స్ కోసం 295 మంది, విద్యుత్ కనెక్షన్ల కోసం 21 మంది, కొత్త పోడు పట్టాల కోసం 12 మంది, రైతు భరోసా రుణం కోసం ఇద్దరు దరఖాస్తు చేసుకున్నట్లు ఏపీవో తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ప్రత్యేక కమిటీ ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కొత్తగా పోడు భూములు కొట్టవద్దని, ఇప్పటికే సాగు చేస్తున్న భూముల్లోనే వ్యవసాయం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో అశోక్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా నాయక్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భక్తి, బాధ్యత, భద్రతతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**టేకులపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
గణేష్ ఉత్సవాలను భక్తి, బాధ్యత, భద్రతతో ప్రశాంతంగా నిర్వహించాలని ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్న బాబు సూచించారు. గురువారం టేకులపల్లి సర్కిల్ పరిధిలోని టేకులపల్లి, బోడు, ఆలపల్లి పోలీస్ స్టేషన్ల పరిధి గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండపాల వద్ద నిర్వాహకుల వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత మార్గాలు, సమయాల్లోనే ఊరేగింపులు, నిమజ్జనం నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై,బోడు ఎస్సై,ఆలపల్లి ఎస్సైలతో పాటు సర్కిల్ పరిధిలోని గణేష్ మండప నిర్వాహకులు,ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**- బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు: సెప్టెంబర్ 10 ( తెలంగాణ వాణి ):**
జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామ పంచాయతీలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాపకొల్లు గ్రామ పంచాయతీలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగిన పోరాటానికి చాకలి ఐలమ్మ చిరస్మరణీయ ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పేర్కొన్నారు.నాటి రజాకారులు, భూస్వాముల దోపిడీకి ఎదురొడ్డి, పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఆత్మగౌరవం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరంతో పాటు భావితరాలకు కూడా స్ఫూర్తినిస్తూనే ఉంటుందని లకావత్ గిరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మూడు చిట్టిబాబు (మాజీ ఎంపీపీ), చాపల మడుగు రామ్మూర్తి, తాళ్లూరి రామారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, ఇల్లంగి తిరుపతి, నిమ్మటూరి కనకయ్య (మాజీ ఉప సర్పంచ్), రామిశెట్టి వంశీ, ధర్మరాజుల పుల్లయ్య, వాంకుడోత్ బాబూలాల్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు రజక సంఘం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హమాలీలకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**- సెప్టెంబర్ 15న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**టేకులపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 15న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్‌లో రాష్ట్ర సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. మార్కెట్లు, గోదాములు, రైస్ మిల్లులు, సిమెంట్, ఎరువుల గోదాములు, పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలు చట్టబద్ధమైన హక్కులు, రక్షణ లేకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హమాలీలకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు కల్పించడంతో పాటు 50 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ మంచా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి మేకల వినోద్,నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు,గుగ్గిళ్ళ వెంకన్న,బానోతు వెంకన్న,భూక్య బాలాజీ,జాటోత్ మోతీరామ్,బాబు,భూక్య దల్ సింగ్,గుగులోత్ బట్టు తదితరులు పాల్గొన్నారు.

## 33 తెగల గిరిజన నాయకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు కల్పిస్తున్న అవకాశాలను జిల్లాలోని 33 తెగల గిరిజన కాంగ్రెస్ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పిలుపునిచ్చారు. టీపీసీసీ ఆదేశాల మేరకు విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్లు కూరాకుల మల్లికార్జున్, కావడి మోహన్‌కుమార్ మాట్లాడుతూ కమిటీ సభ్యత్వానికి ఆసక్తి ఉన్నవారు ఈ నెల 16న ఉదయం 10 గంటలకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఎంపికైన నాయకులు గిరిజనుల హక్కుల కోసం పనిచేస్తూ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పెదబాబు, కేస్లీ, లైలా, కిన్నెర వెంకన్న, బోడ సంతు, నాగరాజు, కోరెం కృష్ణ, బానోత్ బిచ్చ, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటస్ఫూర్తి చిరస్మరణీయం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
వీరనారి చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూస్వామ్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఇంద్రాల మురళి, రాచర్ల వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యలపై జీఎంతో ఐఎన్టీయూసీ చర్చలు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి)**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ గురువారం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి చర్చించారు. కార్మికుల సంక్షేమం, పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం, పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాల కల్పన, కార్మికులకు అందాల్సిన హక్కులు, సౌకర్యాల అమలు తదితర అంశాలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్మికుల హక్కులు, సంక్షేమం విషయంలో ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడి నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, శంకర్రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, పిట్ సెక్రటరీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా "గిడ్ల" అమృతరావు నియామకం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి)**
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా గిడ్ల అమృతరావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిడ్ల అమృతరావు మాట్లాడుతూ తనకు ఈ పదవిని అందజేసినందుకు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ కి, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# కరెంట్ ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం





**జూలూరుపాడు, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** అనంతారం గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ కోర్సా రమేష్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు రెండు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. బస్టాండ్ సెంటర్, వంగవీటి రంగా సర్కిల్ వద్ద వీటిని ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ రమేష్, విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉసికల వెంకటేశ్వర్లు ఎదలపల్లి వెంకటేశ్వర్లు ఉసికల రాఘవులు ఉసికల కృష్ణయ్య బండారు వెంకయ్య బండారు నరేష్ బండారు నవీన్ కుంజ గోపాల్ కుంజ బాబు చీమకుర్తి కోటయ్య ఇర్ఫా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం





**వైరా, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** వైరా 7వ వార్డు బ్రాహ్మణపల్లికి చెందిన పంతగాని లావణ్య నీట్‌లో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 1700 ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు పొందింది. తండ్రి లేకపోయినా తల్లి కష్టపడి చదివించిన లావణ్యను 7వ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు ఘనంగా సన్మానించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పణితి సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి నీట్‌లో ప్రతిభ చూపిన లావణ్యను అభినందించారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బ్రాహ్మణపల్లికి చెందిన మరింత మంది విద్యార్థులు ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.పోటు మధు చెరుకూరి శ్రీను,ధారా వెంకన్న,బీరెల్లి గురవయ్య అక్బర్,ఫణితి నాగార్జున, ఫణితి సుందర్రావు,కాంద్ర రాము,బీరెల్లి రామారావు, అరవిందు,ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరి పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**అచ్చంపేట, సెప్టెంబర్ 10,(ఆకాశ వాణి న్యూస్ ప్రతినిధి ):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్‌రెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ గీతా అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌రావు, జీపీఓ కవిత, వార్డు సభ్యులు భారతమ్మ, శేఖర్‌రెడ్డి, పానుగంటి పర్వతాలు, ఎడ్ల వెంకటయ్య, పానుగంటి సువర్ణ, ఎముకంటి లక్ష్మి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పసుల వెంకట్‌రెడ్డి, తోళ్ల రాజు యాదవ్, శేఖర్‌గౌడ్, కేశవరెడ్డి, వెంకటయ్య, అచ్చలు, రేషన్ డీలర్ గవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు.

# ఆదివాసీ గ్రామాలను ఏజెన్సీలో కలపాలి

**మంచిర్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**




నాన్ ఏజెన్సీ గ్రామాలను ఏజెన్సీ పరిధిలోకి తీసుకు రావాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్య దర్శి ఎర్మ పున్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేమనపల్లి మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ అటవీశాఖ అధి కారుల వేధింపులు, అక్రమ కేసులను అరికట్టాలని, హక్కు పత్రా లున్న భూముల్లో ఆదివాసీలు సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ గ్రామాలకు రోడ్లు, తాగు నీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పిం చాలని, వర్షాకాలంలో విషజ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం కర్పెత గణేష్ అధ్యక్షుడిగా, మర్మల మల్లేశ్వరి కార్యదర్శిగా 20 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు, వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి సోషల్ మీడియా కీలకం



**వైరా, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సోషల్ మీ డియా చైర్మన్‌గా నియమితులైన పెట్టేం నవీన్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.
ఈ సందర్భంగా పమ్మి అశోక్ మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొ డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించి కాంగ్రెస్‌ను మ రింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరపురం రామలక్ష్మణ్, ఖమ్మం సిటీ కోఆర్డినేటర్ ఏలూరు రవి, వైరా నియోజక వర్గానికి చెందిన తేజావత్ స్వామి, తెళ్ళూరి వీరయ్య, భూక్యా వెంకన్న, గోపి, ఇలప్రోలు వెంకటప్పయ్య పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

**తల్లాడ, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** తెలంగాణ ఆత్మగౌరవం, ధైర్యం, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మా ట్లాడుతూ నిజాం పాలనలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, పేద రైతులపై అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. ఆమె చూపిన ఆత్మగౌరవం, ధైర్యం, పోరాట స్ఫూర్తి తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రేరణగా నిలిచిందన్నారు. ఐలమ్మ త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, సీనియర్ నాయ కులు దుండేటి వీరారెడ్డి, అన్నారుగూడెం మాజీ వి.డి.సి.




చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసఫ్, వెంకటనారాయణ రెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, ఆధూరి దాసురావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ పోటీలు

**ఖమ్మం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** 15 నుంచి 29 ఏళ్ల యువత కోసం వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (ఎదీూణ) 2027 జాతీయ స్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మై భారత్ కేంద్రం ఖమ్మం జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశాన్ని 2047 నాటికి సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతిభావంతులైన యువతను గుర్తించి, వారిని భాగస్వాములను చేయడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. క్విజ్, వ్యాసరచన, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఐదు దశల ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. తుది విజేతలకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి డైలాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో దేశాభివృద్ధిపై తమ ఆలోచనలు వెల్లడించే అవకాశం ఉంటుందన్నారు. తెలుగుతో పాటు 22 అధికారిక భాషల్లో నిర్వహించే క్విజ్‌లో ఆసక్తి ఉన్న యువత సెప్టెంబర్ 30, 2026లోపు ఎఎఎష్టుతీఫ్.స్త్రశీజ.ఱఅలో ఉచితంగా నమోదు




చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డా,, బనోత్ రెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అకౌంట్స్ ఆఫీసర్ కె. భాను చందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చరిత్ర, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌కలెక్టర్‌ను కలిసిన సీపీఎం బృందం



**అచ్చంపేట, సెప్టెంబరు 10(తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి ):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సబ్‌కలెక్టర్ సలోని చాబ్రా ను సీపీఎం అచ్చంపేట డివిజన్ బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి సేవలు అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా సీపీఎం నా యకులు అచ్చంపేట మారుమూల ప్రాంతమని, ఇక్కడ బడుగు, బలహీన వర్గాలతో పాటు ఆదివాసీ, గిరిజనులు అధి కంగా నివసిస్తున్నారని తెలిపారు. ఆయా వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు.స్పందించిన సబ్‌కలెక్టర్.. ప్రజలకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో సీపీఎం డివిజన్ బాధ్యుడు దేశానాయక్, జిల్లా నాయకులు నిర్మల, శంకర్‌నాయక్, మల్లేష్, అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు, నాయకులు శివ, రాములు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతు దోపిడీకి చెక్

## - పీఏసీఎస్ ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు

**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమం దులను సరసమైన ధరలకు అందిస్తూ పంపిణీలో పూర్తి పార దర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికా రులను ఆదేశించారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్ర యించకుండా పీఏసీఎస్ కేంద్రాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు.
గురువారం మహాముత్తారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఆన్ లైన్ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. జిల్లా లో తొలిసారిగా పీఏసీఎస్ ద్వారా పురుగుమందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
రైతులను యాప్ ద్వారా నమోదు చేసి విక్రయాలు చేపట్టడం తో పాటు కొనుగోలు చేసిన వెంటనే మొబైల్‌కు సమాచారం,



బిల్లులు, రసీదులు వాట్సాప్‌కు పంపేలా ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు. దీంతో పారదర్శకత, జవాబు దారీతనం పెరుగుతుందన్నారు. మహాముత్తారం, పలిమెల రైతులకు సకాలంలో సరఫరా అందేలా కాటారం నుంచి మ్యాపింగ్ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# పోషణ సేవల్లో కుటుంబాలు, సమాజం భాగస్వామ్యం కావాలి




**ఖమ్మం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అ న్నారు. గురువారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీ య పోషణ మాసం ప్రారంభ కార్యక్రమంలో 'మన అంగన్వాడీ– మన బాధ్యత' పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించే పోషణ మాసంలో పిల్లలు, గర్భిణీ లు, బాలింతలు, మహిళలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్ర తపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, డీఎంహెచ్‌వో డాక్టర్ రామా రావు, డీపీవో వినోద్ కుమార్, పోషణ అభియాన్ డీసీ కె.బాబు, డీపీఏ శ్రీనివాస్, హబ్ కోఆర్డినేటర్ సమీర్, సెర్ప్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టోల్‌గేట్ భూసేకరణకు ఎకరానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి



**టేకులపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** జాతీయ రహదారి పరిధిలో సులానగర్ సమీపంలో ప్రతిపాదిత టోల్‌గేట్ నిర్మాణానికి చేపట్టిన భూసేకరణలో ఎకరానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. గురువారం జాయింట్ కలెక్టర్ డి.వేణుగోపాల్, తహసీల్దార్‌తో కలిసి భూసే కరణకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం ఎకరానికి రూ.13 లక్షల పరిహారం నిర్ణయించి, కొం తమంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిహారం సరిపోదని రైతులు జిల్లా కలెక్టర్, ఎస్సీ/ఎస్టీ కమి షన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై జేసీ స్పందిస్తూ ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన పరిహారాన్ని స్వీకరించాలని, అదనపు పరిహారం కోరే రైతులు కలెక్టర్ కోర్టును ఆశ్రయిస్తే నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

# మేళ్లమడుగులో రైతుల వివరాల నమోదు ప్రారంభం




**టేకులపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** టేకులపల్లి మండలం మేళ్లమడుగు గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రైతుల వివరాల నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ ఏడీఏ లాల్‌చంద్, ఏఓ అన్నపూర్ణ, ఏఈఓ రెహానా రైతుల నుంచి వివరాలు సేకరించి నమోదు చేశారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు, వ్యవసాయ సేవ లు అర్హులైన రైతులకు పారదర్శకంగా అందించడమే నమోదు ప్రక్రి య ఉద్దేశమని అధికారులు తెలిపారు. రైతులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేళ్లమడుగు గ్రామ సర్పంచ్ ఈర్ప విజయ,పంచాయతీ నాయకులు,గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత




**తల్లాడ, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):** నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇశ్రాయేలు చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ ఖమ్మంపాటి ఇజ్రాయిల్ తెలిపారు. గురువారం వైరా నారపు నేనిపల్లికి చెందిన నిరుపేద వృద్ధురాలు దుగ్గిరాల రాములమ్మకు ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్‌చైర్, దోమతెరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ దాతల సహకారంతో అట్టడుగు వర్గాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆధూరి యోనా, లక్ష్మయ్య, రంగమ్మ, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ మండళ్లకు ఆన్‌లైన్ తప్పనిసరి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేయనున్న ప్రతి మండలి నిర్వాహకుడు తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పట్టణ ఎస్సై శ్రీధర్ సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో మండళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. మండలి పేరు, నిర్వాహకుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రాంతం తదితర పూర్తి, సరైన సమాచారాన్ని సంబంధిత లింక్‌లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నిర్వాహకులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్ నమోదు చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలని రామకృష్ణాపూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి



**మంచిర్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో నోటీసులు జారీ చేసిన ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులకు సంబంధించి ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## జర్నలిజంలో దాసి ప్రాన్నుతకు డబుల్ గోల్డ్ మెడల్

**హనుమకొండ, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**




ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం పీజీ ఫలితాల్లో హనుమకొండకు చెందిన దాసి ప్రాన్నుత డబుల్ గోల్డ్ మెడల్స్ సాధించి ప్రతిభ చాటారు. విద్యాభ్యాసంలో వరుసగా టాపర్‌గా నిలుస్తూ తాజాగా జర్నలిజం పీజీలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గోరఖ్‌పూర్‌లో జన్మించిన ప్రాన్నుత ప్రాథమిక విద్యను బెంగళూరు కేంద్రీయ విద్యాలయంలో అభ్యసించారు. అనంతరం వరంగల్ కేంద్రీయ విద్యాలయంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివి టాపర్‌గా నిలిచారు. బీఆర్ అంబేద్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీ టాపర్‌గా గుర్తింపు పొందారు. తాజాగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం పీజీలో డబుల్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రాన్నుత తండ్రి దాసి ప్రభాకర్ కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ వైమానిక దళ ఉద్యోగి. ప్రస్తుతం హనుమకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. తల్లి కల్పన పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్నారు. ప్రాన్నుత సాధించిన వరుస విజయాలపై పలువురు అభినందనలు తెలిపారు.

# రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా అజ్మీర సురేష్ నాయక్

### - ఎన్ఎస్‌యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పగ్గాలు మరోసారి అప్పగింత

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి):**
నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా అజ్మీర సురేష్ నాయక్ వరుసగా రెండోసారి నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని స్వీకరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు చేపట్టడం, జిల్లాలో ఎన్ఎస్‌యూఐను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడంలో చురుకైన పాత్ర పోషించడాన్ని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆయనకు మరోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ.. వరుసగా రెండోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం తనపై రాష్ట్ర నాయకత్వం ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ బాధ్యతను పదవిగా కాకుండా విద్యార్థుల కోసం మరింత బాధ్యతగా పనిచేసే అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై మరింత బలంగా పోరాడుతామని చెప్పారు. విద్యార్థులకు అన్యాయం జరిగిన ప్రతి సందర్భంలో ఎన్ఎస్‌యూఐ ముందుండి ప్రశ్నిస్తుందని, విద్యార్థుల హక్కుల కోసం అవసరమైన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తనకు రెండోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకర్, రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్ఎస్‌యూఐను ప్రతి కళాశాలకు, ప్రతి విద్యార్థికి చేరువ చేసి బలమైన విద్యార్థి ఉద్యమంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సురేష్ నాయక్ పేర్కొన్నారు. గతంలో కంటే రెట్టింపు ఉత్సాహంతో, మరింత నిబద్ధతతో విద్యార్థుల గొంతుకగా నిలుస్తానని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి





**అచ్చంపేట , సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి ):**
జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో కరీం అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇంట్లో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. కరీం మృతిపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హత్య జరిగిందా? ఇతర కారణాలతో మృతి చెందాడా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## రాకొండలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ




**దోమ, సెప్టెంబర్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కొనసాగుతోంది. అధికారులు ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల సమాచారాన్ని నమోదు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా లేదా అభ్యంతరాలు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓ అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, సూర్య రిపోర్టర్ బద్రి, వి. సురేందర్, ఆంజనేయులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.